# యువకుడి గొంతు కోసి హత్యాయత్నం

• ఆలస్యంగా వెలుగులోకి  ఘటన



**టీ మీడియా, ఏప్రిల్ 3,ఖమ్మం రూరల్:** కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువకుడి గొంతు కోసి హత్యా ప్రయత్నం చేసిన ఘటన ఖమ్మం రూరల్ మండలం గొల్లపాడు గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం ఖమ్మం రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని గొల్లపాడు గ్రామానికి చెందిన సంపేట శివ (22). వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అదే గ్రామంలో శివ ఇంటి పక్కన నివాసం ఉంటున్న మునిష్ ఇరువురు స్నేహితులు. ఈ నెల 2వ తేదీన గురువారం మునేష్ కు అతడి భార్యకు మధ్య గొడవ జరిగింది. గత కొద్ది రోజులుగా మునేష్ భార్యకు శివ వాట్సాప్ లో మెసేజ్ చేస్తున్నాడని గ్రహించాడు.

మిగతా 3లో

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 81
సంచిక : 200
పేజీలు : 3
శనివారం, ఏప్రిల్ 04, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# సింగరేణి అధికారుల దాష్టీకం

**సింగరేణిలో అన్యాయాలు, అధికారుల దాష్టీకం కొనసాగుతూనే ఉన్నాయి. న్యాయం, ధర్మం అనే పదాలకు కాలం చెల్లిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గడ్డు పరిస్థితుల్లో పనిచేస్తున్న కార్మికులపై అధికారుల ఒత్తిడి పెరుగుతుండగా, తప్పులు అధికారులవైనా శిక్షలు మాత్రం కార్మికులకే పడుతున్నాయి.కార్మికులను బలిపశు వులుగా మార్చుతూ, తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు అధికారులు అక్రమ చర్యలకు దిగుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులు సింగరేణిలో ప్రతి గనిలో కనిపిస్తున్నాయని కార్మికులు చెబుతున్నారు.**

• గాయపడిన కార్మికుడికి సస్పెన్షన్

• గని ప్రమాదాలపై అధికారుల తీరుపై ఆగ్రహం

**టీ మీడియా, ఏప్రిల్ 3, ప్రత్యేక ప్రతినిధి:** ఈ నేపథ్యంలో శాంతిఖనిలో జరిగిన ఘటన ఉదాహరణగా నిలుస్తోంది. ఇటీవల విధి నిర్వహణలో ఉన్న బదిలీ కార్మికుడు కోట మనికేశ్వర్ చేతికి తీవ్ర గాయం అయ్యింది. ఈ ప్రమాదంలో ఆయన వేళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. అయినప్పటికీ, అధికారులు ఈ ఘటనను గని ప్రమాదంగా నమోదు చేయకుండా దాటవేశారు.గాయపడిన కార్మికుడు





గని ప్రమాదంగా నమోదు చేయాలని పట్టుబట్టినా అధికారులు వినిపించుకోలేదు. చివరకు సింగరేణి ఆసుపత్రిలో చికిత్స పొందాల్సి వచ్చింది. ఈ ఘటనపై మార్చి 22న "విజయ క్రాంతి" దినపత్రికలో "కార్మికుల ప్రాణాలతో చెలగాటం" అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది.దీంతో ఉన్నతాధికారులు స్పందించి, స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. జీఎం రాధాకృష్ణపై కూడా ఉన్నతస్థాయి నుంచి ప్రశ్నలు వచ్చినట్లు తెలిసింది. అనంతరం ఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు, ఒత్తిడి నేపథ్యంలో ఈ ఘటనను గని ప్రమాదంగా నమోదు చేశారు.అయితే, ఘటనకు పక్షం రోజులు గడవక ముందే పరిస్థితి మళ్లీ మారిపోయింది. అదే కార్మికుడిని నిర్లక్ష్యం పేరుతో 10 రోజుల పాటు సస్పెండ్ చేశారు. తొలుత గని ప్రమాదంగా నమోదు చేసిన కేసును తిరగరాస్తూ, కార్మికుడిపైనే బాధ్యత మోపడం చర్చనీయాంశంగా మారింది.గాయపడిన కార్మికుడికి న్యాయం చేయాల్సిన అధికారులు, కక్ష సాధింపునకు దిగడం శాంతిఖని కార్మికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తోంది. రక్షణ చర్యల లోపాన్ని కార్మికుడి నిర్లక్ష్యంగా మలచడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.

### ఎందుకిలా చేస్తున్నారు..?

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి కంటే అధికారుల ఉద్యోగ భద్రతకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమ పనితీరు, ఖ్యాతిని కాపాడుకోవడానికి ప్రమాదాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ప్రమాద రహిత సింగరేణి లక్ష్యాన్ని సాధించాలంటే ముందుగా గనుల్లో రక్షణ చర్యలను కచ్చితంగా అమలు చేయాలి. ప్రమాదాలు జరిగిన తర్వాత వాటిని దాచిపెట్టడం, కార్మికులను బెదిరించడం ద్వారా కాదు.రక్షణ చర్యల లోపం వల్ల జరుగుతున్న ప్రమాదాలకు అడ్డుకట్ట వేస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుంది. అప్పుడే కార్మికుల ప్రాణాలకు భరోసా కలిగి, సింగరేణి సంస్థ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది.అయితే ప్రస్తుతం గనుల్లో జరుగుతున్న ప్రమాదాలను నమోదు చేయకుండా, కార్మికులను ఒత్తిడికి గురిచేసి కప్పిపుచ్చే పరిస్థితులు కొనసాగుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో




SMP 3.0: MSH-49 (P1): Negligence or willful disobedience, (P1): appropriate disciplinary actions are being initiated against the persons responsible for noncompliance of rules, regulations, cops, and sops

As the above misconduct is grave in nature, you are hereby suspended from your duties for 10 days from 31.03.2026 to 09.04.2026 and you will be allowed for duty with effect from 10.04.2026.

Shanthikhani

కార్మికుల ప్రాణాలు బొగ్గు ఉత్పత్తికి బలవుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### కార్మిక సంఘాలపై విమర్శలు

ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక సంఘాల పాత్రపై కూడా ప్రశ్నలు లేవుతున్నాయి. కార్మికుల సమస్యలపై స్పందించకుండా తమకే పరిమితమవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. "చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లు" కార్మికుల ఆవేదన మిగిలిపోతోందని అంటున్నారు.

# దొడ్డి కొమురయ్య జీవిత ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

• స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**టీ మీడియా , ఏప్రిల్ 3 ,ఖమ్మం:** దొడ్డి కొమురయ్య జీవిత ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.శుక్రవారం లకారం ట్యాంక్ బండ్ వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిర స్థాయిగా నిలిచారని, వారి ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. రాజకీయ, సామాజిక రంగాలలో ఎదురైన అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారని, రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, తెలంగాణ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, బిసి సంఘ నాయకులు కూరాకుల నాగభూషణం, కురుమ సంఘ జిల్లా అధ్యక్షులు మాయర గంగయ్య, గౌరవ సలహాదారు చావళ్ల నాగేశ్వరరావు, కోడి లింగయ్య, చిత్తారు ఇందుమతి, గూడె మల్లయ్య, భూక్యా శోభా నాయక్, కొరిపల్లి శ్రీనివాస్, పెల్లూరి విజయ్ కుమార్, సాదిక్ అలీ, మేకల సుగుణా రావు, చావల నాగరాజు, మూడుముంతల గంగరాజు, తమ్మారపు బ్రహ్మయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిన్న కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగుల రాకేష్ రెడ్డి

**టి మీడియా ,ఏప్రిల్ 3 ,అశ్వరావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ జిన్నా మాతృమూర్తి జానీబీ కొద్దిరోజుల క్రితం స్వర్గస్థులు అయ్యారు నేడు వారి కుటుంబసభ్యులను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు తో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎకనామిస్ట్ ఏనుగుల రాకేష్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు,మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్,వార్డ్ మెంబర్లు దారా రాము, ఉయ్యాల లక్ష్మీ నారాయణ, రూపా రాంబాబు గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, కాసిని శ్రీను, బుడే, మద్దెల పుల్లారావు, కౌలురి నాగయ్య, సున్నం శ్రీను, వెలుగోటి మహేష్,సాయి, దండాబత్తుల కాంతారావు, పోలయ్య,కోళ్ళు శేఖర్,బెక్కం వెంకటేశ్వరరావు, చిన్నంశెట్టి మధు,మాలపల్లి సుబ్బారావు,వెంకన్న, తదితరులు ఉన్నారు.





## దివ్యాంగుల సహాయ ఉపకరణముల పంపిణీ

### పాల్గొన్న ఎమ్మెల్యే

**టీ మీడియా , ఏప్రిల్ 3 ,మహబూబాబాద్ :** మహబూబాబాద్ లో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ 2020-2021 గణాంకాల ప్రకారం మన జిల్లాలో 24105 మంది దివ్యాంగులు ఉన్నారు అని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత దివ్యాంగులు అన్నిరంగాలలో రాణించాలని వారి ఆర్థిక సామాజిక పరిస్థితులు మెరుగు పరిచి వారిలో మనోధైర్యం నింపడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందనితెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంబంధిత శాఖ అధికారులు, పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.



## గుడ్ ఫ్రైడే ను కొనియాడిన కథోలిక్ బిషప్

### వేల మందితో ప్రదర్శన

**టీ మీడియా, ఏప్రిల్3 ,ఖమ్మం :** శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా వేల మందితో ఏసుప్రభు బాధలు , శ్రమలు సిలువపై వేషదారణంగా ప్రదర్శించారు . పాత బస్టాండ్ ఏరియా నుండి జడ్పీ సెంటర్ , ఎన్టీఆర్ సర్కిల్ , కొత్త బస్టాండ్ మరియు కరుణగిరి వరకు ఈ ప్రదర్శన కొనసాగింది . ఏసుప్రభు చనిపోయిన సంఘటనలను జ్ఞాపకం చేసుకుంటూ కథోలిక్ చర్చి ఆధ్వర్యంలో ప్రముఖ ఫాదర్లు చే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి బిషప్ సగిలి ప్రకాష్ మాట్లాడారు . దైవ కుమారుడు అయినప్పటికీ మన వల్ల బాధింపబడి రక్షణ కోసం ప్రాణం అర్పించి , క్షమాపణ పంచి త్యాగము చేసిన వ్యక్తి ఏసుక్రీస్తు అని బడుగు , బలహీన కుటుంబాలకు వెలుగులు నింపి అందరికీ పరలోక దీవెనలు పంచిన దైవ కుమారుడు అని కొనియాడారు . ఈ మహా ప్రదర్శన కరుణగిరి వరకు 40 రోజులు దీక్ష తీసుకున్న వారితో కొనసాగింది . కరుణగిరి లో ప్రత్యేక ప్రార్థనలు చేసినారు . ప్రత్యేక ఆకర్షణగా యువకులచే ఏసు ప్రభు పాత్ర , మేరీమాత వేషధారణ మరియు భక్తి ఉపన్యాసాలతో , గేయలతో యాత్ర కొనసాగింది . ఈ కార్యక్రమంలో ఫాదర్ లు ఎస్ ఐజాక్ , జ్ఞానేశ్ , జయరాజు , గోవా శౌరయ్య , టి ఆంటోనీ , జి సురేష్ , ఏసు రాజు జోసెఫ్ , రాజు మరియు సిస్టర్లు , బ్రదర్ లు సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

**టీ మీడియా,ఏప్రిల్03,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ రామలింగాల పల్లి(కారేపల్లి క్రాస్ రోడ్డు)లో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రాజు శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో కాలనీ వాసుల కోరిక మేరకు నూతన పాలక వర్గం సీసీ రోడ్డును మంజూరు చేసింది.



ఈసందర్భంగా సర్పంచ్ ఇస్లావత్ రాజు మాట్లాడుతూ విశ్వనాథపల్లి గ్రామపంచాయతీలో అన్ని వీధులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సహకారంతో సీసీ రోడ్లుగా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఉపసర్పంచ్ ధనమ్మ, వార్డు సభ్యులు సిద్దంశెట్టి హారిక, బట్టు రోజా, బుగ్గారపు ముఖర్జీ, సుజాత, గ్రామపెద్దలు సిద్ధంశెట్టి నాగయ్య, తోటకూరి రాంబాబు, పురం గోవర్ధన్, సూరపురెడ్డి కమలాకర్‌రెడ్డి, బట్టు మోహన్, బట్టు శ్రీను పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో అట్టహాసంగా ఆరోహన్ - 26




### ఆటపాటలతో సందడి చేసిన విద్యార్థులు

### -ముఖ్య అతిథిగా డి.ఆర్.డి.ఒ. డి.జి.యమ్. రామస్వామి

**టి మీడియా ,ఏప్రిల్ 3 ,ఖమ్మం:**మ్మం యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆరోహన్ - 2026 విద్యార్థుల కేరింతల నడుమ వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో 40 కి పైగా ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించి వాటి పనితీరు గురించి పూర్తిగా వివరించారు. తొలుత ఆరోహన్ కార్యక్రమాన్ని డి.ఆర్.డి.ఒ. డి.జి.యమ్., భారత్ డైనమిక్స్ లిమిటిట్ డిప్యూటి జనరల్ మేనేజర్ రామస్వామి సౌందర్యరాజన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా స్వాగత నృత్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రామస్వామి మాట్లాడుతూ ప్రస్తుత కృతిమ మేధస్సు యుగంలో ఉద్యోగభద్రత, ఉద్యోగాలపై ఆందోళన ఉన్న నేపద్యంలో కృతిమ మేధస్సుకు సరియైన సమాధానం మానవ మేధస్సే అని అన్నారు. మానవ మేధస్సును ఉపయోగించి నూతన ఆవిష్కరణలు చేస్తే విద్యార్థుకు ఉజ్వలభవిష్యత్తు ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రస్తుత యుగంలో డ్రోన్ టెక్నాలజి బహుళప్రయోజనాలను సమకూరుస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ అంశంపై దృష్టి సారించి నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నూతన ఆవిష్కరణల కోసం ఇన్నోవేషన్ సెల్ ఏర్పాటు చేసామని తెలిపారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే హ్యాకథాన్, ఐడియాథాన్ వంటి పోటీలలో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధిస్తూన్నారని తెలిపారు. దీనికంతటికి రోజురోజుకి మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తాము శిక్షణను ఇవ్వడమే కారణమని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మట్లాడుతూ విద్యార్థులు వారి సొంత ఆలోచనలతో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే నూతన ఆలోచనలతో ఆరోహన్ 2026 సందర్భంగా ప్రాజెక్ట్ ఎక్స్‌ఫోలను ప్రదర్శించటం కళాశాలకు గర్వకారణమన్నారు. వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ రోబోటెక్నాలజీలో ఈ ఆరోహన్ ప్రారంభ ఉత్సవాలు నిర్వహించడం కళాశాలకు ఉన్న సాంకేతిక సత్తాను తెలియచేస్తుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆరోహన్ 2026 టెక్నికల్ ఫెస్ట్ సందర్భంగా ఇతర కళాశాలల నుండి సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొని పోటీతత్వాన్ని చాటారన్నారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధాన చేసారని ఆయన వెల్లడించారు.

**ఆకట్టుకున్న ప్రాజెక్ట్ ఎక్స్‌పో**

ఆరోహన్ 2026 టెక్నికల్ ఎక్స్‌పో సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన 40 ప్రాజెక్టులు అతిథులను



ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థుల వివరణలో ప్రారంభం నుంచి ఏవిధమైన టెక్నికల్ విధానాన్ని అవలంభించారో వంటి వివరాలు అతిథులు తెలుసుకొని వారిని అభినందించారు. అనంతరం వివిధ ఇంజనీరింగ్ విభాగాలలో జరిగిన సాంకేతిక పోటీలైన కోడ్ డిబగ్గింగ్, సర్క్యూట్రిక్స్, క్విజ్, యంగ్ మేనేజర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్స్ అందజేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

ఖమ్మం, యస్.బి.ఐ.టి. కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఆరోహన్ టెక్నికల్ ఫెస్ట్ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా క్లాసికల్, వెస్టన్, బ్రేక్ తదితర నృత్యాలు ప్రదర్శించి చూపరులను మైమరింపచేసారు. అదేవిధంగా గ్రూప్ డ్యాన్స్‌లతో కూడా విద్యార్థులను హోరెత్తించారు. మొత్తం మీద ఆరోహన్ 2026 కార్యక్రమం విద్యార్థుల కేరింతల నడుమ వారికి ఆనందాన్ని ఇస్తూ ముగిసంది. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల పాలకుల అలసత్వం తగదు

### కొనుగోలుకేంద్రాలు ప్రారంభించాలి

### - ఐక్యరైతు సంఘం జిల్లా నేత కమ్మకోమటి నాగేశ్వరరావు

**టీ మీడియా,ఏప్రిల్03,సింగరేణి(కారేపల్లి) :** కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల ఆలసత్వం ప్రదర్శిస్తున్నాయని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం కారేపల్లి మండలం పేరుపల్లిలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ చట్టాలతో కేంద్రం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల చేతిలోకి నెట్టాలని చూస్తుందన్నారు. ఎరువుల సబ్సిడీలు తగ్గించటం, విద్యుత్ చట్టానికి సవరణలు చేయటం దానిలో భాగమేనన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ప్రకటనలతోనే సరిపుచ్చుకుంటుందన్నారు. ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి రైతాంగాన్ని పూర్తి స్థాయిలో ఏ పథకం వర్తింపచేయలేదన్నారు. రుణమాఫీ 60 శాతం మందికి రాలేదని,2025 రభీ ధాన్యం బోనస్ జాడలేదన్నారు. రైతు భరోసా వాయిదాల పర్వం నడుస్తుందని ఏప్పటి వరకు సాగిస్తారో అర్ధంకాని పరిస్థితి ఉందన్నారు. వర్షాలు, తెగుళ్లతో పత్తి, మిర్చి పంటలు దెబ్బతిన్న రైతులు అధికంగా మొక్కజొన్నసాగు చేశారని వారికి గిట్టుబాటు ధర కల్పించటానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవాల్సి ఉండగా ప్రకటనలతోనే సరిపుచ్చుకుంటున్నారని ఆరోపించారు. మొక్కజొన్న కోతకు వచ్చిందని రైతులు ప్రయివేటు వ్యాపారస్తులకు రూ.16 వందలకు అమ్మాల్సివస్తుందన్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.24 వందలు రావాలంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, ఎకరాకు 40 క్వింటాళ్ల మొక్కజొన్నలు కొనుగోలు




చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అఖిల భారత ఐక్యరైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లేటి నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాశం అప్పారావు, మల్లిదు నాగేశ్వరావు, కేలోతు లక్ష్మణ్. గుగులోతు తేజానాయక్, శంకర్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రావుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ఘటనకు మంత్రులదే బాధ్యత

### రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి

**టీ మీడియా,ఏప్రిల్3,ములుగు :** మేడారంగద్దెల దగ్గర ప్రమాదానికి ముమ్మాటికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించాలని రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. హన్మకొండలోని హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ పొందుతున్న మేడాం పూజారి కుమారుడు యువన్ ను ఆయన పరామర్శించారు. బాలుడి కుటుంబసభ్యులు తమ గోడు చెప్పుకుని కన్నీటి పర్యంతమయ్యారని ఆయన అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో, కాసుల కక్కుర్తితో ప్రమాదం జరిగి పసివాడు కాలును కోల్పోయి, మరో కాలు విరిగిపోయి ఉంటే ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. మంత్రి సీతక్క వచ్చి పరామర్శించి రూ.10 వేలు చేతిలో పెట్టి చేతులు దులుపుకుని పోవడం దుర్మార్గమన్నారు. వందేళ్లు నిలిచిపోయేలా నిర్మాణాలు చేపడుతున్నామని గప్పాలు చెప్పుకుని, గాలికి ఊడిపోయే నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. కమిషన్లు పంచుకుని, కాసుల కక్కుర్తితో వ్యవహరించిన మంత్రులు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ తప్పు ఒప్పుకోవాలని, ఆ పసివాడిని చూసి మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. బాలుడికి ప్రస్తుతం అయ్యే వైద్య ఖర్చులన్ని ప్రభుత్వమే భరించాలని, హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యాక, అతడి భవిష్యత్ కోసం ప్రభుత్వం కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాలుడి తల్లిదండ్రులిద్దరు చదువుకున్న వారేనని, వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ప్రతి దానికి సిట్‌లు, సీబీసీఐడీలు అంటున్న రేవంత్ రెడ్డి మేడారం ఘటనపై సిట్ వేసి నాసి రకం పనులకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## భక్తి శ్రద్ధల మధ్య గుడ్ ఫ్రైడే వేడుకలు



**టీ మీడియా, ఏప్రిల్ 3, కామేపల్లి:**యేసుక్రీస్తు సిలువపై చేసిన మహత్యాగాన్ని స్మరించుకుంటూ ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలోని పలు చర్చిలలో గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజాము నుంచే క్రైస్తవులు చర్చిలకు తరలివచ్చి ప్రార్థనలు నిర్వహించారు. కామేపల్లి మండల లోని సాతాని గూడెం లో గ్రామ పురవీధులలో సిలువ మార్గాన్ని నిర్వహిస్తూ యేసుక్రీస్తు ఎదుర్కొన్న శ్రమలను స్మరించుకున్నారు.భక్తులు ప్రార్థనలు చేస్తూ, కీర్తనలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. యేసు నామకరణ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఫాదర్ ప్రసంగిస్తూ యేసు ప్రభువు జీవితం మానవాళికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ప్రేమ, కరుణ,క్షమ,సహనం, త్యాగం వంటి మహత్తర విలువలను యేసు తన జీవితం ద్వారా ప్రపంచానికి బోధించారని తెలిపారు. శత్రువులను కూడా ప్రేమించాలి, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవాలి అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుఃఖంలోనూ మహిళ జర్నలిస్టు మానవత

### -భర్త అవయాలు దానం



**టి మీడియా,ఏప్రిల్ 3,ఖమ్మం:** భర్త ఇక లేరని తెలిసిన తీవ్ర దుఃఖంలో కూడా, ఆయన అవయవాలను దానం చేసి మరికొందరికి ప్రాణదాతగా నిలిచింది ఖమ్మం జిల్లాకు చెందిన డిజిటల్ మీడియా మహిళ జర్నలిస్టు పాపినేని అనంత లక్ష్మి. వివరాల్లోకి వెళితే: ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన రైతు పాపినేని నాగేశ్వరరావు కుటుంబం ప్రస్తుతం ఖమ్మంలో నివాసం ఉంటోంది. నాగేశ్వరరావు మొక్కజొన్న విత్తన కంపెనీలో ప్రతినిధిగా పనిచేస్తుండగా, ఆయన భార్య అనంత లక్ష్మి డిజిటల్ మీడియా వెబ్ ఇంచార్జ్‌గా, సబ్ ఎడిటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా నాగేశ్వరరావు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించగా, అక్కడ ఐదు రోజుల పాటు చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది.వైద్యుల సూచన మేరకు, తన భర్త అవయవాలను దానం చేయాలని అనంత లక్ష్మి నిర్ణయం తీసుకుని, ఆ అవయవాల ద్వారా మరికొందరికి ప్రాణదాతగా నిలిచారు.నాగేశ్వరరావుకు భార్య అనంత లక్ష్మితో పాటు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.

## యువకుడి గొంతు కోసి హత్యాయత్నం

దీంతో గొడవ జరిగిన అనంతరం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో ఓ సైట్ లో మట్టితోలకం చేస్తున్న శివ దగ్గరికి వెళ్లాడు. మునేష్ అతడిని తన బైక్ పై ఎక్కించుకుని గొల్లపాడు వచ్చే దారి మధ్యలో గల ఆరెకోడు గ్రామం సమీపంలోకి రాగానే బండి ఆపి నా భార్యకు వాట్సాప్ మెసేజ్‌లు ఎందుకు చేస్తున్నావని ఆగ్రహంతో కత్తితో గొంతు కోసే ప్రయత్నం చేశాడు.దీంతో అడ్డుకున్న శివకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆ దాడి నుండి తప్పించుకున్న శివ కొంత దూరం వెళ్లిన తర్వాత ఆ గ్రామానికి చెందిన గునిగంటి లక్ష్మయ్య అనే వ్యక్తి శివ పరిస్థితిని గ్రహించి అతడి సెల్ ఫోన్ సహాయంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. సమాచారం తెలుసుకున్న శివ కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి వచ్చి 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం నగరంలోని మరో ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించారు. తన కొడుకుపై హత్యా ప్రయత్నం చేసిన మునీష్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని శివ తల్లి ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## అమరవాదిని అభినందించిన తుమ్మల

**టీ మీడియా,ఏప్రిల్03, కల్లూరు**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా గెలుపొందిన అమరవాది లక్ష్మీనారాయణ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా శుక్రవారం హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా భద్రాచలం రాములవారి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమరవాది మాట్లాడుతూ రాజకీయాలలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీ ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తుమ్మల హామీ ఇచ్చారని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పి చంద్రరావు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు పోలా సుధాకర్, రాష్ట్ర మహాసభ కార్యదర్శి చారుగుండ్ల విఎల్ నరసింహారావు, తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య జయంతి

**టీ మీడియా, ఏప్రిల్ 3,దమ్మపేట:** శుక్రవారం దొడ్డి కొమరయ్య జయంతి సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ నాడు నైజాం పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం మట్టి మనుషులు సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్యన్నారు. నైజాం పాలనలో ప్రజలకు ఎటువంటి హక్కులు లేవని, అన్ని వర్గాల ప్రజల చేత వెట్టి చాకిరి చేయించే వారని అన్నారు. జమీందారులు, దేశముఖ్ ల ఆగడాలను ఆనాటి ప్రజా సమూహం భరించలేనంతగా తయారైందని, ఆంధ్ర మహాసభ ప్రజల్లో కల్పించిన చైతన్యంతో గ్రామ గ్రామాన ప్రజలు జమీందారుల ఆగడాలను వ్యతిరేకించారని అన్నారు.ఈ క్రమంలో విసునూర్ రామచంద్ర రెడ్డి జమీందారికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనలో కడవెండి గ్రామ సంఘ నాయకుడు దొడ్డి కొమరయ్య భూస్వామి గుండాల తుపాకి తూటాలకు బలైనారని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కోడూరు కృష్ణ, రామకృష్ణ, ఆదినారాయణ, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లి లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**టీ మీడియా,ఏప్రిల్03,సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లిలో సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న రోమన్ క్యాథలిక్ చర్చి నుండి ఫాదర్ రెవరెండ్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు విశ్వాసులు శిలువమార్గం చేస్తూ పాదయాత్రగా కారేపల్లిలోని ప్రధాన వీధులలో ప్రదర్శన చేశారు. ప్రధాన కూడళ్లలో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు సంబంధించి దైవ సందేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్మలా స్కూల్ సిస్టర్స్, జ్యోతి సిస్టర్, పినీల సిస్టర్, ఉపదేషులు ప్రసాద్, వీరభద్రం, బాలస్వామి, సునీత, సుజాత, అనిత, సంగస్టులు రత్తయ్య, బస్వకుమార్, నాగభూషణం, బయ్యా నాగేశ్వరరావు , చిలుముల ప్రశాంత్, శ్రీను, కుమార్, జయమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## పేరుపల్లి పంచాయతీకి స్థల దానం

### దాతలను సన్మానించిన పాలకవర్గం

**టీ మీడియా,ఏప్రిల్03,సింగరేణి(కారేపల్లి):**కారేపల్లి పేరుపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి అవసరాలకు పేరుపల్లికి చెందిన పర్సా కుటుంబికులు 4 కుంటల స్థలాన్ని దానం చేశారు.కీర్తిశేషులు పర్సా సూర్యప్రకాశరావు–ఛాయాదేవిల జ్ఞాపకార్థం వారు కుమారులు, మనవండ్లు స్థలాన్ని పంచాయతీ పాలవర్గానీ కి రాసిచ్చారు. ఈసందర్భంగా పేరుపల్లి సర్పంచ్ బానోత్ పద్మావతివీరభద్రం ఆధ్వర్యంలో శుక్రవారం దాతలైన పర్సా వెంకట సీతారామారావు, రాధాకిషన్‌రావు, హేమచందర్‌రావు, రాఘవేందర్‌రావు, శేషగిరి రావు, భార్గవ్, ప్రకాష్ దత్తు లను సన్మానించారు. పంచాయతీల అభివృద్ధి లో భాగస్వాములైన పర్సా కుటుంబికులను అభినందించారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ దంపతులు బానోత్ పద్మావతి–వీరభద్రం, ఉప సర్పంచ్ మల్లెల పావని, గురవమ్మ తల్లి ఆలయ చైర్మెన్ కంచర్ల శ్రీనివాసరెడ్డి, పూజారి శ్రీను, వార్డు సభ్యులు కొప్పుల మమత, ధరావత్ లక్ష్మణ్, గ్రామపెద్దలు సత్తిరెడ్డి, బుడిగ సత్యనారాయణ, పులకాని శ్రీనివాసరెడ్డి, గణపారపు లక్ష్మీనారాయణ, బండారి నాగేష్, నరసింహారావు,బద్రి యాదవ్, తావుర్య, మంగ్లు, వీరు, శ్రీను పాల్గొన్నారు.



## దొడ్డి కొమరయ్య జయంతి

**టీ మీడియా , ఏప్రిల్ 3 ,ఖమ్మం:** శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రం లకారం ట్యాంక్ బండ్ వద్ద తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన దొడ్డి కొమురయ్య గారి జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ ప్రసంగిస్తున్న దొడ్డి కొమురయ్య సినిమా దర్శకులు శ్రీ మహాలంక సేనాపతి గారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ , ఖమ్మం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి , దొడ్డి కొమురయ్య సినిమా సహా నిర్మాత సినిమా నిర్మాణ కమిటీ ఖమ్మం జిల్లా చైర్మన్ షేక్ అబ్దుల్ రహిమాన్ , సహనిర్మాత సినిమా నిర్మాణ కమిటీ జిల్లా వైస్ చైర్మన్ మామిడాల ఝాన్సీ, సినిమా నిర్మాణ కమిటీ జిల్లా కన్వీనర్ దామల్ల జయ, సహనిర్మాత సినిమా నిర్మాణ కమిటీ పాలేరు నియోజకవర్గ చైర్మన్ మందాడి సామ్రాజ్యం, సినిమా సహనిర్మాత పెళ్లూరి విజయ్ కుమార్ , సహనిర్మాత ఉపేందర్ , సహ నిర్మాత ముఖ్య శుభా నాయక్ ,మరియు, తెలంగాణ ఉద్యమకారులు, బిసి సంఘాల పోతగాని రమణ కుమార్ కత్తి నెహ్రు పేరూరు వెంకటరమణ యాదవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొమరయ్య త్యాగం తెలంగాణకు పునాది..

### మేకల మల్లిబాబు యాదవ్

**టీ మీడియా ఏప్రిల్ 3 కామేపల్లి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య చేసిన త్యాగం వెలకట్టలేనిదని, ఆయన పోరాటమే నేటి తెలంగాణ రాష్ట్రానికి పునాది అని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ కొనియాడారు.శుక్రవారం పండితాపురంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య 99వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 19 ఏళ్ల ప్రాయంలోనే నిజాం నిరంకుశత్వానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి కొమరయ్య ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లికార్జునరావు, రవి, వెంకయ్య, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా దొడ్డి కొమురయ్యని

## అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**టీ మీడియా , ఏప్రిల్ 3 మహబూబాబాద్ :**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం కమిషనర్ బి.సి వెల్ఫేర్ ఇచ్చిన సూచనలు మెరకు తెలంగాణ సాయుధ పోరాటలో తొలి అమరుడు అయన దొడ్డి కొమరయ్య జయంతి జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అదనపు కలెక్టర్ దొడ్డి కొమరయ్య చిత్రపటంకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, ఆయన స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమము నిర్వహించిన జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. శ్రీనివాసరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు,జిల్లా అధికారులు, ఐ డి ఓ సి కార్యాలయ సిబ్బంది,మరియు జిల్లాలోని వివిధ యాదవ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

